కమ్యూనిస్టులపై అభాండాలు వేస్తే గాని బ్రతుకుతెల్లవారని

బూర్గుల - బిందూ ప్రభుత్వం

మోజుతీరే రోజు దాపులోనే ఉన్నదని శ్రీ బసవపున్నయ్య హెచ్చరిక

కమ్యూనిస్టులు గ్రామాల్లో పోటీప్రభుత్వం స్థాపిస్తున్నారు కాంగ్రెసు నాయకులు గంటకొక ప్రకటనచొప్పున జారీచేస్తూ అభాండాలువేస్తున్నారు అయితే ప్రజాభిప్రాయాన్ని మన్నించకుండా ఏర్పరచి సాగిస్తూన్న బూ రా గారి ప్రభుత్వమే పోటీ ప్రభుత్వమని, కమ్యూనిస్టులతో కూడిన జనతంత్ర ఐక్యసంఘటన ప్రభుత్వం ఏర్పడడం ద్వారా ఈ అభాండాలు వేసేవారి మోజుతీరేరోజు దాపులోనే వుందని శ్రీ బసవపున్నయ్యగారు ఈ వ్యాసంలో హెచ్చరిస్తున్నారు

తెలంగాణా గ్రామాల్లో, కమ్యూనిస్టులు పోటీప్రభుత్వం స్థాపిస్తున్నారు కాంగ్రెసు నాయకులు, పత్రికల్లోను, బహిరంగ వేదికలపైన ప్రచారం ప్రారంభించారు "ఒకచోట ఇద్దరు రహస్య కమ్యూనిస్టులు ఒకరు జిల్లాకలెక్టరు వేషమూ, మరొకరు పోలీసు సూపరింటెండెంటు వేషము ధరించి, గ్రామాల్లో సంచారం చేస్తున్నారని" తాటికాయంత అక్షరాలతో ప్రకటన చేయబడుతూందొక నాడు! న్యాయస్థానాలు స్థాపించి తీర్పులు చెప్పి జరిమానాలు, శిక్షలు విధించుతున్నారనే ప్రకటన మరొకనాడు తుపాకులు ఎక్కుపెట్టి నిర్బంధ పార్టీ నిధులను సేకరిస్తున్నారని గగ్గోలు వేరొకనాడు! అనుమతి లేకుండా ప్రభుత్వభూముల ఆక్రమణకు రైతుకూలీలను తోలుతున్నారని ఇంకోనాడు! ఇలా రోజుకొక కొత్త అభాండం కమ్యూనిస్టులపై వేస్తేగాని, బ్రతుకుతెల్లవారని దుస్థితికి వచ్చింది, బూర్గుల బిందూ కాంగ్రెసు ప్రభుత్వం తెలంగాణా ప్రజల్లో, ఇట్టి కమ్యూనిస్టు వ్యతిరేక దుష్ప్రచారం, గత నాలుగేండ్లుగ చేశారు ఈ ప్రచారం కేవలం బుద్ధిపూర్వకంగాచేసే కుటిల ప్రచారమనీ, తెలంగాణా ప్రజాతంత్ర వాదులెవ్వరూ నమ్మరనీ, ఒనరలు ఎన్నికల్లో ప్రజలు తీర్పు చెప్పారు తెలంగాణా ప్రజానీకం నమ్మకపోయినా, వాస్తవ పరిస్థితులు తెలియని పత్రికా చదువరుల్లో, పరరాష్ట్రప్రజల్లో కొందరయినా మోసపోతారాయన్న విశ్వాసంతోనే ఇట్టి కాకమ్మ కథల ప్రచారానికి పాలు బట్టారోది స్పష్టం ఈ దుచే ఈ పోటి ప్రభుత్వస్థాపనా ప్రచారంలోని నిజానిజాలు క్లుప్తంగా చర్చించడమవసరమని భావిస్తున్నాం

పటేల్ పట్వారీల దోపిడి

నైజాం నవాబు - జాగీర్దారు - దేశముఖుల కూటమి తెలంగాణా రైతుల రక్తాన్ని వొడిచివేసి, దరిద్ర, దాస్యాలలో ముంచివేసింది తమ వివాదాలను పరిష్కరించుకొనుటకు కోర్టులకు, కచేరీలకు పోగల ఆర్థిక స్తోమత, విద్యా, విజ్ఞానము లేకుండా చేసింది తత్ఫలితంగా గ్రామపటేలు, పట్వారీలు, దేశముఖులు అన్ని పంచాయితీలకు పట్టా పుచ్చుకున్నారు ప్రజల దైనందిన జీవితంలో ఉదయించే ప్రతివివాదాన్ని, పటేల్, పట్వారీబృందం పరిష్కరిస్తామని, పీడిత రైతాంగానికి అన్యాయపు తీర్పులు చెపుతుండేవారు విపరీత లంచాలు పుచ్చుకునేవారు ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీల నాయకత్వాన అయిదేళ్ళు సాగించిన వీరోచిత పోరాట ఫలితంగా తెలంగాణా రైతాంగం నవచైతన్యంపొందింది. ప్రజలచేఎన్నుకోబడ్డ పంచాయతీకమిటీల సాయంతోనే తమ వివాదాన్ని పరిష్కరించుకోనారంభించారు లంచాలు తినమరిగిన ప్రజాద్రోహిగాండ్రకు ఇది గిట్టలేదు కాంగ్రెసు ప్రభుత్వంయొక్క పోలీసు మిలటరీ పహరాలతో పంచాయతీకమిటీలను ధ్వంసంచేశారు బయిసెట్లతో దెబరించి మరల లంచాలదోపిడీ మొదలు పెట్టారు

తెలంగాణా రైతుల పెన్నిధి కమ్యూనిస్టుపార్టీ

ఎప్పుడయితే, తమ ప్రియతమమయిన ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు కొందరయినా తమ మధ్యకు వచ్చారో, పార్టీ, ఆంధ్రసభలపై నిషేదం రద్దయిందో, స్వాతివానకు నోరు తెరచుకున్న ముత్యపుచిప్పల్లాగ, తెలంగాణా రైతాంగం వారి నాహ్వానించ ప్రారంభించింది ఏ గ్రామంలో, రైతు సంఘం ఆఫీసు తెరచినా, లేక కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు తెరచినా, లేక కమ్యూనిస్టులు కలిసి పనిచేసే ప్రజాతంత్ర సంఘటనఆఫీసు తెరచినా, వందలు, వేల ప్రజానీకం తీర్థయాత్రలవలె వాటివద్దకు చేరుతున్నారు ఎంత, కోడి తెగాదాల మొదలు, భార్యా భర్తల, భూమి తగాదాల వరకు రైతు సంఘ సలహా సహాయాలతో పరిష్కరించుకొంటున్నారు వ్యవసాయ కూలీ, పేద, మధ్యతరగతి రైతులే గాక, ధనిక రైతు, చిన్నభూస్వాములతో సహా, తమ వివాదాల పరిష్కారానికి రైతుసంఘ సహాయ, సలహాలను అర్థిస్తున్నారు దినితో పైరవికారులనబడే ప్రముఖులు కోర్టు పక్షులైనట్లు పడిపోయాయి, పటేలు, పట్వారీల ముఖాకు లంచాలు గిట్టడంలేదు భూస్వామి వర్గానికి అనుకూలమైన మోసపు పరిష్కారాలకు ఆస్కారం లగ్గిపోయింది గ్రామసీమల్లోని దోపిడి వర్గాల ఆటకట్టు నారంభించింది అంటే గ్రామాల్లో కాంగ్రెసు కొమ్ము సాంతంగా పడిపోయినట్లేగదా! పటేలు పట్వారీ దేశముఖు, భూస్వాములెగబాసేటి కాంగ్రెసు స్తంభాలు! స్తంభాలు విరిగి చతికిల పడిపోతుంటే కాంగ్రెసు నాయకత్వం గమ్మున చూస్తుండగలదా? అందుకే కమ్యూనిస్టు పోటీ ప్రభుత్వ స్థాపన యంటూ అల్లరిప్రారంభించారు



ఏది పోటీ ప్రభుత్వం ?

వాస్తవానికి నేడు తెలంగాణా గ్రామసీమల్లో ఒక పోటీ ప్రభుత్వం పనిచేస్తూ ఉంది దాన్ని పోటీప్రభుత్వమని నిర్వచించాలో లేక లోపాయికారి కాంగ్రెసు ప్రభుత్వమని నిర్వచించాలో మాకింకా తేలకుండా ఉంది కాలుదారి రక్షణచట్టమంటూ ఒకటి ప్యాపై రెండేళ్ళకుపైనా అయింది ఆ చట్టం ప్రకారం, 1951 మార్చినాటికే ఆరు లక్షల మంది కాలుదారీ రైతులు, అభ్యంతరాలేమీలేని రక్షిత కాలుదార్లుగా మారిపోయారని ప్రభుత్వం ప్రకటించింది ఈ చట్టమూ, చట్టాన్ననుసరించి ప్రభుత్వం చేసిన ప్రకటన ఎలాదూరగ తిసివేసి బాహాటంగా భూములనుండి రైతులను తొలగించడం, భూములగమ్ముకోడం చేస్తున్నారు భూస్వాములు ప్రభుత్వచట్టాన్ని, ప్రకటనలను సవాలుచేసి భూములదురాక్రమణకు పూనుకుంటున్న భూస్వామివర్గం, దానికి అండగావస్తున్న పోలీసుబలగమూ పోటీప్రభుత్వాన్ని నడుపుతున్నాయి దాన్ని పోటీప్రభుత్వమనే దమ్ములేవు కాంగ్రెసునాయకులకు! కాని కానూన (చట్టం) ప్రకారం కాలుదార్లకున్న హక్కులను వారికి, వివరించి, వారి భూములనుండి తొలగనక్కర్లేదని చెప్పే రైతుకార్యకర్తలు, కమ్యూనిస్టు వర్కర్లుమాత్రం పోటీప్రభుత్వం స్థాపించారని ఇల్లెక్కి కేకలు!

'లా అండ్ ఆర్డరు'

ప్రభుత్వ శాసనాలప్రకారం, కౌట్టి నాకిరీలు, లంచాలు, స్త్రీలమాన భంగాలు, పోలీసు చిత్రహింసలు చట్టవిరుద్ధమైన నేరాలు అట్టి శాసనాలన్నిట్టిని కాలదన్ని, కౌట్టిచాకిరీలు చేయించుతున్నట్లు వేలరిపోర్టులు లంచాలుగుంజుతున్నట్లు ఏళ్ళారి కళ్ళినాయతూరాలు, మానభంగాలు జరుపుతున్నట్లు, వార్తయిఅరెస్టుగావించి చట్టవిరుద్ధమైన ఇట్టి దుశ్చర్యలు సాగించే పటేలు, పట్వారీలు, దేశముఖులు, పోలీసులు నడిపే పోటీ ప్రభుత్వమా? లేకపోటీ నడిచిపోరాడే రైతుసంఘాలు, కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం పోటీ ప్రభుత్వమా? బూర్గుల - బిందూ ప్రభుత్వమే సమాధానం చెప్పాలి

కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రమహాసభలు రైతుసంఘ, ప్రజాతంత్ర సంఘటనలు నేడు నిషేధాలులేని చట్టబద్ధంగావున్న రాజకీయ ప్రజాసంస్థలు వాటి ఆధ్వర్యాన బహిరంగసభలు, సమావేశాలు, ఊరేగింపులు, జెండా ప్రతిష్ఠాపనలు, ఆఫీసు నిర్వహణలు సాగించుకొనుటకు సంపూర్ణస్వాతంత్ర్యంవుంది కాని జరుగుతున్న దేమిటి? కంచెయే చేసుమేస్తున్నట్లు 'లా అండ్ ఆర్డరు' రక్షకులుగ ప్రజలసొమ్ముతో బ్రతుకుతున్న పోలీసు భూస్వాములతో చేరి, సభలను చెదరగొట్టిస్తోంది, జెండాలనుపీకి, ఆఫీసులపై దాడిచేయిస్తోంది, కార్యకర్తలపై బడి కర్రలతో తలలు పగులగొట్టిస్తోంది మంత్రిలు, పరకాల, నాగర్‌కర్నూలు, మొదలుగాగల ప్రాంతాలనుండి అనుదినం పత్రికాముఖాన కుప్పతిప్పలుగా వచ్చేవార్తలు ఇట్టి శాసన విరుద్ధమైన దుశ్చేష్టలను రుజువు చేస్తున్నాయి గ్రామసీమల్లో ఇట్టి చట్ట విరుద్ధమైన గూండాచర్యలు సాగించే భూస్వామి వర్గమూ, దాని గూండా సైన్యమూ కాదా పోటీ ప్రభుత్వాన్ని స్థాపించుతున్నది? వందలవేలరిపోర్టులు వస్తున్నా ఒక్కొక్క భూస్వామిని గాని, వారి గూండాలను గాని, వారితో సరీకయిన పోలీసునుగాని అరెస్టుచేయించి విచారించే దమ్ములు కాంగ్రెసు ప్రభుత్వాని కెందుకులేవు? పైపెచ్చు కమ్యూనిస్టులు పోటీ ప్రభుత్వం స్థాపించుతున్నారని చేసే పచ్చి అబద్ధాల ప్రచారం దేనికో? ప్రజలు సులభంగా గ్రహిస్తారు

తుపాకులు ఎక్కుబెట్టి నిధులు సేకరించేదెవరు ?

కమ్యూనిస్టులు తుపాకులు ఎక్కుబెట్టి పార్టీ నిధులను సేకరిస్తున్నారని కాంగ్రెసు వాదుల ప్రచారం తనవద్ద దాఖలాలుగూడ ఉన్నాయని సోషలిస్టు పార్లమెంటు సభ్యుడు మాధవ రెడ్డి పార్లమెంటులో పలికేకలు పెడుతుతున్నాడు రామానంద తీర్థస్వాముల వారు ఇంకోఅడుగు ముందుకుపోయి,

(మిగతా 6వ పేజీలో)

వేగుజుక్క

("పలనాడు కెలలేని మాగాణిరా" శైలి

1 క్రూరసైజామునూ - గోరి గట్టగనాడు
నలగొండ యోధులూ - వెలిగించినాజ్యోతి
నలుదిశలు ప్రాకిందిరా - తెలంగాణ
సింహనాదము చేసెరా !

2 పాతకాలపునాటి - దోపిడీ దాస్యాన్ని
పాతిపెట్టాలనే - పరమావధిని దీర్చ
ఏకమై నిలచిందిరా - తెలంగాణ
శతృదండుల తరుమగా ?

3 ప్రజల రక్తము త్రాగి - బలిసి క్రొవ్వెక్కిన
దోపిడీ గుంపులు - పట్నవాసముపట్ట
కళకళ లాడిందిరా - తెలంగాణ
శతృశేషము లేకనూ !

4 చెమటోడ్చి పండించు - రైతుకూలీలంత
పోరాడి గెల్చిరీ - భూమిపై హక్కును
మార్గదర్శకమాయెరా - తెలంగాణ
భారతావని కంతకూ !

5 తరతరంబులనాటి - బానిసాముక్తికై
తెలంగాణ వనితలు - వీరగర్జనచేసి
కదనరంగము దూకిరీ - తెలంగాణ
వైరిమూకల దునుమగా !

6 వెనుకకాలాలలో - కని విని ఎరుగని
స్త్రీ పురుషులందరు - వోటుహక్కును పొంద
గ్రామ ప్రజరాజ్యాలనూ - తెలంగాణ
తొలిసారి చవిజూచెరా !

7 నవజీవనంబుతో - మందహాసముచేయు
తన గ్రామసీమలను - రక్షింపబూనగా
ఆయుధము చేపట్టెరా - తెలంగాణ
మేరువై నిలచిందిరా !

8 రజకారు గూండాలు - నైజాము మిలటరీ
కండ్లకావరముతో - గ్రామాలపై బడగ
వెన్నంటి తరిమిందిరా - తెలంగాణ
శౌర్యపటిమను జూపెనూ !

9 నాజీనైజాముతో - నీచరాజీపడిన
కాంగ్రేసుధనికుల - కపటనాటకమంత
తెలిసికొని లేచిందిరా - తెలంగాణ
కాలహరణముచేయకా !

10 ప్రజలరాజ్యాలనూ - వమ్ముచేయుటకొరకు
కాంగ్రేసుసైన్యాలు - దొరలకండగరాగ
కొండయైఎదిరించెరా - తెలంగాణ
నెత్తురే వొలకించెనూ !

11 నైజాము పాలనను - సాగనంపేవరకు
నిద్రబోయేమాట - యిలలోన కల్లయని
రణభేరిమ్రోగించెరా - తెలంగాణ
విప్లవం నినదించెనూ !

12 తెలంగాణ వీరుల సమరనాదపు పిలుపు
అందుకొని ప్రజలంత - భరతదేశములోన
సాగిరండని చెప్పెనూ - తెలంగాణ
వేగుజుక్కై వెలసెనూ.

—తెలంగాణా అజ్ఞాతకవి

కథానిక

పులిపిల్ల

నిడుదుంగ

"ఏమిటమ్మా, బాధపడతావు ?"
" "

పమిటతో ముఖం కప్పుకొని, ఆమె ఎందుకో వెక్కి వెక్కి ఏడుస్తోంది ఎర్రగా మెరిసే నుదుటి కుంకుమ కరిగిపోతూంది బాధగా, భారంగా ముందు కూచున్న చెల్లాయి కళ్లెంటకూడా ఎర్రబడుతున్నయి

"నీకన్నా చెప్పు చెల్లీ! అసలు విషయం ఏమిటి ? ఏమయింది ?"

"ఏం చెప్పేది అన్నయ్యా "

ఆమెకు నోరు పెగలటంలేదు ఏదో అవ్యక్తమయిన బాధ ఆమె గొంతులో అడ్డుపడ్డది

ఈ దృశ్యం చూసేకొంద్రీ భయం, ఆందోళన, ఆవేదన నాకు మరీ ఎక్కువవుతున్నయి,

"మీరన్నా చెప్పండయ్యా,ఏం జరిగింది ? ఎందుకొచ్చారు మీరంతా ! సంగతి చెప్పడానికి సందేహిస్తారేం ? ఏం ముంచుకొచ్చింది ! మాట్లాడరేం ?" గద్దించి కరినంగా అడిగాను చుట్టూ కూడిన వేలాది ప్రజల్ని

బళ్ళు కట్టుకొని వస్తున్న కుటుంబాలు — తాటికాయలవంటి సద్దులు వీపున వేలాడుతూ వచ్చే రైతులు, రంగురంగుల లంగాలతో ఘన, ఘనంగా నడిచే లంబాడీ స్త్రీలు — వికారంగా, విషాదంగా చారెడు గోచి మొలకుచుట్టి, అంబులతో, అడుగులతో తరలే చెంచు యువతీ, యువకులను చూస్తే ఏదో మిన్నువిరిగి మీద పడ్డట్లే వుంది అతి విలువైన వస్తువేదో పోగొట్టుకున్నట్లు, ఎవరో ఆత్మీయుడు చనిపోయినట్లు వారి ముఖాలు విషాదాన్ని వెల్లివిరుస్తున్నయి

"ఏందయ్యా అట్టడుగుకువు? పెద్ద పులినత్తే ఏడవని వాడెవుడుండడు ? చూసుకో నా మాటకైనా, ఇయ్యాల పొద్దుగూడ పొడవలేదు "

"అది కాదు దొరా, కొండంత కొడుకు పోతే అమ్మయేడవక యేం చేత్తది"

"కొడుకు కాదురా - పులిపిల్ల - ఆ పేంటే పోలీసోళ్ల కాళ్లు చలిమిర్లకమ్ముతయి దొరోళ్లే గుండెలు పెట్టిన బగలుతయి సర్కారోళ్ళు రెయ్యింపవుళ్ళు నిద్రకాచి కలవరించేది ఆయన్నేగా దొరా ?"

"పులిపిల్లే కాదు-ఆయన సొచ్చాస్తదేముడు-దేముడు వచ్చాడు ఇంకేం గాలు ఝుస్తత్తయి ఆ దేముడుండేదే కదా పోలీసు క్యాంపులుంటాయా ఇట్టమొచ్చినట్లు పోలీసు లారీలు తిరుగుతాయా ? లబోదిబోమంటుంటే నా పెళ్లాన్ని, నిన్న పట్టపగలే ఆ మైనూరు పోలీసు (యూనియన్) లెత్తి పొయ్యేవాళ్ళా"

"దేముడికి మాయచావొత్తదనుకున్నారా- అది మనం చేసిన పాపం పండింది "

"దేముడు చావటమే ! దేవుణ్ణెవరు చంపుతారురా-దేవుడికికోపం వచ్చింది ఆయనే మనల్ని వదిలిపొయ్యాడు "

ఇలా తలో సమాధానం, నామీద సమ్మెట పేటుల్లా విసిరాయి గుండెలు బరువవుతోంది అమ్మవైపు దీనంగా తలెత్తి చూశా ఆశోకవృక్షంకింద సీతాదేవిలా తలూంచివుంది దగ్గరకెళ్లా రెండు చేతులు పుచ్చుకొని "అమ్మ ఎంత పని జరిగిందే" అని కౌగలించుకున్నా

"ఇంకా నాన్నా! వర్రోకూర్చో నిన్నుచూస్తే పోయిన కొడుకు మళ్ళీ లేచి వచ్చినట్లనిపిస్తుంది కడుపులో చేతులుపెట్టి కెలుకుతున్న మంచుగడ్డవంటి దిగులు, దుఃఖం అదృశ్యకువుతున్నయి "

ఆమె నాచేయి అప్యాయంగా పట్టుకొని దగ్గరకు తీసుకుంది ఆమె పమిట చెరుగు ముఖంనుండి తొలగింది ఒకరి కళ్ళల్లోకి ఒకరం చూచుకున్నాం నెత్తురు పిండుతున్న ఆమె ముఖం, కళ్ళు చూస్తే నాకళ్ళు చెమ్మగిలాయి క్రోధం నెత్తురులో తలెత్తి పొంగి వురకి లెడుతోంది.

"అమ్మా, ఏమనుకోవు కదూ! ఒక మాట అనుగుతా" "అడుగునాన్నా" అంది నా ముంజేతిమీద రాలుతున్న తన కంటి ముత్యాలు తుడుస్తూ

"అన్నయ్య పరాక్రమం, శౌర్యం, పేరు, ప్రతిభ-వేలాదిగోళ్లు కీర్తిస్తుంటే ఆలించిఆనందించాను వూరూరుప్రాకిన విచిత్రకథలువిని వుప్పొంగాను దేశముఖులు బస్తీలుపారిపోయి, ద్వేషంతో చెప్పేగాథలు విని గాయపడ్డ సింహమయ్యాను నిజాం, యూనియన్ మిల్టరీ, ఆయన్ని పట్టుకోవడానికి పడే యమయాతనలుచూచి ఆనందాశ్రువులు రాల్చాను పుట్టి భూమిమీదపన్నాటనుండి ఎక్కడో వేయి వైశిష్ట్యమరం అయిన నాకు అన్నయ్య జీవనరాగం వినపించవూ !"

"నేనుకూడ వింటా నన్నుగూడ వుండరీయవమ్మా"అంది, అప్పటిదాకా మౌనంతో, కన్నీరు మున్నీరుగా వాపోతున్నచెల్లి "సరే ఈ తురణాల చూచి, రాత్రి మళ్లా యిక్కడకు రండి ఇదే వాళ్ళి బొంద పెట్టేస్థలం పుణ్యక్షేత్రం అయింది ఇక్కడేకూర్చొని మాట్లాడుకుందాం"

♦ ♦ ♦

"పేరుకు దొరల వంశానపుట్టినా,ఒక కొరక్రింద 15 రూ గుమాస్తాగిరికి కుదిరి రెక్కలు ముక్కలుచేసి దరిద్రంలో మునిగి తేలే సంసారం యీదేవాడు చదువు మూడోక్లాసే అయినా, అపారమయిన తెలివికలవాడు చెపితే చాలు, చప్పున ఆకళింపు అవుతుంది" అంటూ అమ్మ చెప్పనారంభించింది

"అన్నయ్య నల్లగా, స్థూలంగా, దుక్కముక్కలా వుండేవాడట కదమ్మా"

"అదేం లేదు నాయనా, నల్లగా వుండేమాట నిజమయినా, చక్కగా చలాకిగా విల్లనంబులా వుంటాడు మెరిసే వాడి ముఖానికి తెల్లని పలువరస ఎసలేని కళ, కాంతి తెచ్చిపెట్టేది ఎంతో కలుపుగోలుతనం నవ్వుతూ పలుకుతాడు, చిరునవ్వు చిందుతూ పల్కరిస్తాడు"

"ఎందుకు చచ్చాడమ్మా - నీనుంచే కదూ" అంది చెల్లాయి కటువుగా

"ఊనమ్మా, నిజానికి నానుంచే వాడొక్కడే కాదు ఇంకెంత మంది నారోసం ప్రాణత్యాగం చెయ్యాలో - ఇంకెందరి పుత్రుల రక్తంతో నన్ను దహించే పరాభవాగ్నిని క్షాళితం చెయ్యాలో - ఎలాచెప్పను! ఒకరోజు నిజాం నవాబు సైనికులు విశాలమైన నా వక్షస్థలాన్ని తమచేతుల్తో అపవిత్రం చేశారు రజాకార్లు నిర్దాక్షిణ్యంగా నాతల కేశఖండనం చేశారు చెప్పరాని అవమానం, అప్రతిష్ట, చిత్రహింసకు నన్ను బలిచేశారు తల నేలకేసి ధరిత్రి తడిపాను నాబిడ్డ ఇది చూడలేక పోయ్యాడు - ఆ అమాయకుడు తక్షణం రణంలో దూకి నన్నవమానించిన దుర్మార్గుల హతమార్చను పగబట్టి [illegible] దిగ్రమింగుతూ

"నీ మనస్సు అప్పుడెట్లావుందమ్మా! మహదానందంలో వుప్పొంగి పూయలు లూగవా" అన్నాను సంతోషం పట్టలేక - నిర్మలమైన ఆకాశంలోనిశ్శబ్దంగా వింటున్న నిష్కళంక నక్షత్రాన రూపం చూడలేక

"తల్లి రుణం ఆత్మబలితో తీర్చే తన యుత్తిని చూసినప్పుడు ఆనందానికి అవధులుంటాయా! అంతేకాదు సరిగా ఇరవై రెండోఏడు దాటని నాబిడ్డ — ఆరు నెలల్లో ఎన్నో రజాకార్ క్యాంపులకు గుండెలు తాసాడు ఎందరో నీచాతినీచమైన నిజాం సైనికులకు బుద్ధి చెప్పాడు మిర్యాలగూడెం, అమరాబాద్, దేవరకొండ తాలూకాలలో దేశముఖ్‌లకు సింహస్వప్నం అంతా బస్తీలు పారిపొయ్యారు వేలాది యకరాల భూమి రైతులకు పంచాడు రామడుగుమీదగా వచ్చావు కదూ— ఆ వూళ్ళో మూడువేల యకరాల భూమి రైతులకు పంచిచ్చాడు తాలూకాలకు తాలూకాలే పంచాయతీ ప్రజా ప్రభుత్వం స్థాపించాడు ఇంత స్వల్పకాలంలో ఎంతగా ప్రజల యిష్టమైనవాడయ్యాడో—లంబాడీ తండాలు, చెంచు గూడాలు, ఈ వూళ్ళన్నీ అడిగిచూడు" ధారాపాతంగా గుక్కతిప్పుకోకుండా చెపుతూంది

"అది కాదమ్మా, అన్నయ్య చాలగుండుడుకు మనిషటగదా"

"ఏదీ కాదు నాయనా, నీ వన్నదే కాగు" అంది ఆమెకు తెలియని హాసవదనంతో

"మల్లాపురంలో పగలే బహిరంగసభలు పెట్టడం - అందులో దేశముఖు మీసాలు వడేస్తున్న సమయంలో - ఏ కాస్త జాగ్రత్త తీసుకోకుండా ఉపన్యాసాలకు దిగడం ఏమంటారు - గుండుడుకుతనంగాక !" అంది చెల్లాయి, పెద్దపాయింటు దొరికి వాదిస్తున్న లేడియలాగ

"ఆ మాటకొస్తే వాడు దుందుడుకు తనంకలవాడే మీరనుకునే దుందుడుకు తనం మాత్రమేకాదు శత్రువును చంపేస్తే వాడు ఎదురు నడిచి పైకిదూకుతాడు, అది వాడి స్వభావం అంతగా శత్రువును ద్వేషిస్తాడు అపాయాన్ని ఆవగింజకింద లక్కుగడతాడు పార్టీ తరచు కాపరిస్తుండేది దబ్బతీయడం, దెబ్బ తప్పకోవడం, పరిస్థితులను బట్టి మారుస్తూవాలసేది ఎర్రసైనికుల ధర్మమూ, ప్రత్యేకతా అని"

"అసలు మల్లాపురం ఎక్కడ? అక్క డేమి జరిగిందో చెప్పమ్మా! పగలు మీటింగుపెడితే పోలీసులు - అప్పుడు యూనియన్ వచ్చిందనుకుంటా - యూనియన్ సైన్యాలు బతకనిచ్చాయా !"

"నీ వన్నట్లు యూనియన్ సైన్యాలు దిగాయి అడవులు, గ్రామాలు, త్రోవలు, రక్షణ ప్రాంతాలు - అన్ని సైన్యాలు చీమలబారులుఆక్రమించాయి గెర్లా దళాలు అష్టకష్టాలమీద ప్రయాణము చేస్తున్న రోజులవి వాడు దళాన్ని మల్లాపురం తీసికెళ్ళాడు ఆ ఊరి దేశముఖ్ రంగారెడ్డి భూమి పంచడానికి ప్రజలు పిలిపించారు వేయిమంది ప్రజలొచ్చారు అనర్గళంగా అరగంట మాట్లాడాడు ఇంతలో రంగారెడ్డి సైన్యాలు తీసుకొచ్చాడు ఎర్రని యెండ, ఎవరి నీడ వాళ్ళు తొక్కేవేళ - వేయిమంది మైనూరు పోలీసులు వచ్చి రక్షణప్రాంతాలన్నీ ముందే ఆక్రమించి దాడి చేశారు "

"అప్పుడుకూడ అన్నయ్య పోలీసుల పైకి దూకాడు కదూ ?" అంది చెల్లి అమ్మ చెప్పేదంతా ముందే తెలిసినట్లు

"ఔను రివ్వున వురికొచ్చి జీపు మీద వెంగున దూకాడు వాళ్ళు బ్రెక్‌లతో, గైడర్లతో గుళ్ళ వర్షం కురిపిస్తున్నారు క్రోధమూర్తిలా విజృంభించి మహోగ్రధృతంగా రైఫిలుతో మృత్యువు వాళ్ళపై వర్షించాడు జీపు ఆగింది సైన్యాలు వెనక్కి తగ్గాయి గండికొట్టి దళాన్ని పంపించాడు కర్నల్ గజగజలాడి "శభాష్, మీ నాయకుడు పాతికసెకండ్లలో పదిగుళ్ళు కాల్చాడేలా గయ్యా" అని నిశ్చేష్టుడయ్యాడు ఈ సందులో చల్లగావాడుతప్పుకున్నాడు"

"ఇంత అపాయంనుంచి బయటపట్టాడు కదా, ఇంకెలా మృత్యువు మింగిందమ్మా"

"ఇంతకంటే బ్రహ్మాండమైన [illegible] ఇక్కడే వాడు మృత్యు ముఖానికి త్రోవ తొక్కాడు దళం ఒకవేపు, వాడు మరొకవేపు అయ్యారు ఒంటరిగా చాలిన సంగతి ప్రభుత్వం పనికట్టింది యూనియన్ సైన్యాలు రాక్షసదాడి తీవ్రతలో దళాలన్నీ చిన్నా భిన్నమై చెట్టుకొక్కరు, గుట్టకొక్క రయ్యారు వేలాది సైన్యాలను వాడికోసం ప్రత్యేకించింది "

"అక్కణ్ణుంచి దేవరకొండ కీకారణ్యాలలోకి పొయ్యాడు కదూ! నాకు తేనె పంపిస్తాన్నాడు దొంగ! అక్కడకావల్సినంతకడవలకుకడవలగా దొరుకుతుంది పుగ్గిన్నెడు పంపించాడు, మందుకైనా, మాటకైనా!" అంటోంది చెల్లి అమాయికంగా, అసందర్భంగా

"చెల్లి మాటలకేంగాని, తర్వాత ఏంజరిగింది "

"చెందినది చుట్టూ మహారణ్యం అరణ్యంలో ఎల్లెలమంద వాడాకిలితో అనారోగ్యంతో పశువుల దడ్డో (పెంట) పండుకున్నాడు వేయికళ్ళ నిఘాతో, లక్ష ప్లాన్లతో కేంద్రీకరించిన మిల్టరీకి జాడ తెలిసి దాడి చేసింది వందలాది మిల్టరీ చుట్టి వేసింది. సుదీర్ఘ నిద్రలో నిశ్చితంగా వున్నాడు ఒక్కడికీ దగ్గరికి వెళ్ళడానికి ధైర్యం చాలలేదు పిరికిపందలు దూరంగా వుండి కాల్చారు నిద్రనుంచి సింహంలాగ లేచాడు ఆక్షణాన్నే రైఫిలు సంధించాడు ఇరు వైపుల ఝుంకారున రైఫిలు గుళ్ళ కుంగిపుట్టి పశువుల్ని చాటుచేసి దెబ్బతప్పకుంటూ దెబ్బతీశాడు వాళ్ళెందరో గాయాలతోనో, మరణం ఆసన్నమయ్యో ఒరుగుతున్నారు తప్పుకున్నాడు కాలిబాటన వ్రేలుమాత్రం చితింది బీర్డాలు దెబ్బతిన్నాయి"

"అలాగే వెంబడించి పట్టుకున్నారు - తరువాత హింసించి కాల్చారు అంతేకదమ్మా !" అన్నాను నిమ్న హృదయావేదన అణుచుకోలేక

"అలాకాదు నాయనా, పట్టి కెయ్యిపుట్ల జ్వరం ఆవహించింది వళ్ళంతా వాపుతో పోటుతీసుకుంది అడవిలో వుండలేక, - ఆకలి, వేదన, నిస్సత్తువతో ఇరవై మైళ్ళు నడిచి తెప్పలమడుగు పినతల్లి ఇంటికొచ్చాడు పెరుగంటే వాడికి తగని ఇష్టం కడుపాలు త్రాగి, జ్వర తీవ్రతలో వళ్ళు మరిచి నిద్రించాడు జమీందార్లు, వాళ్ళ తొత్తులు కుట్ర పన్ని మిల్టరీని తీసికొచ్చారు"

"ఇంకేం చేస్తావోయ్! తెగ కెలిగించావు - మూణ్ణాల ముప్టికెలిగింపు - లే లే మిల్టరీ వచ్చింది" అంటూలేవగొట్టి వెటకారంగా వెక్కిరించాడు దేశముఖు తొత్తు వద్రంగి సత్తెయ్య - పూడే గోచి సర్దుకొని పారిపోతూ

"రానియ్యోయ్! వాళ్ళసంగతి, నీ సంగతి తేల్చుస్తా"నని గర్జించి రైఫిలు అందుకున్నాడు విపరీత జ్వరం భగ్గున వళ్ళు మండుతూంది వణుకు, గుండెలో పోటు, చేతిలో ఓపిక బొత్తిగాలేదు లేస్తే కోవచ్చి పడుతున్నట్లయింది శత్రు రక్తంతో మాతృమూర్తి పాదాలు కడగాలనే జీవితాదర్శంతు నిగిపోతున్నట్లుగ్యధపడ్డాడు నడిచేశక్తి లేదు దెబ్బతీయాలనే బలమైనవాంఛ గురితప్పని రైఫిలుపట్టుకొని వుత్సాహం తెచ్చుకునేందుకు ప్రయత్నంచేసాడు ఎప్పుడూ వినని, కనని, అనుభవించని నిస్పృహ, నిరాశలు మనోరథాన్ని ఘెల్లున విరిచాయి"

మిల్టరీపైకొచ్చి పట్టుకోలేదమ్మా! వాళ్లేం చేస్తున్నారు!" అన్నా ఆదుర్దాగా

"వాళ్ళకంత ధైర్యం భగవంతుడీయలేదు వాడి వాసనపారితే పదిమైళ్ళు పారిపోయి వెనుతిరిగి చూస్తారు వాడికి రోజులుతీరి నిప్పుకొండవంటి జ్వరం నెత్తినెక్కింది ఏం చెయ్యాలో తొయ్యలేదు "నేనెప్పుడూ శత్రువుకు ప్రాణంతో దొరికి మలినమవను. ఆ క్షుద్రహస్తాలు నన్నెప్పుడూ-కలలో కూడ తాకడానికి వీలులేదు" అని వాడవాడలా మిత్రులతో, ప్రజలతో చెప్పాడు ఆ ఆశ కళ్లముందు మెరిసింది. లేచి పూగుతూ, తూలుతూ, మిడ్డెక్కి చేదుగా నవ్వుతూ పొడిచే పొద్దును పల్కరించాడు ప్రియాతి ప్రియమైన రైఫిలు గుండెకు గురిపెట్టి "విప్లవం వర్ధిల్లాలి! కమ్యూనిస్టుపార్టీకి జై! ఎర్రజండాకు జై" అని గావుకేలు పెట్టి కాలితో ట్రిగ్గరు నొక్కి కాల్చుకున్నాడు వెంటనే రైఫిలు నేలకేసి బాదాడు పందులకు తన పవిత్ర ఆయుధం దొరకకుండా చేయడానికి "

ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి ఎందుకో ఓనక్షత్రం రాలిపోయింది ఆ వెలుగులో భిన్నమైన ఆమె ముఖం ప్రస్ఫుటంగా వుంది

"ఆ మిల్టరీవీరులు వచ్చి 'మేం చంపాం' 'మేం పొడిచాం"అని కొముకు బాదుకున్నారా"

"లేదు